జగనన్నతోనే ప్రజా సంక్షేమం


నందవరం రోడ్‌షోలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ఎమ్మిగనూరుటౌన్/ఎమ్మిగనూరు/నందవరం: చేనేతపురి ఎమ్మిగనూరులో వ్యాపారులకు అండగా ఉంటానని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సేవకురాలిగా పనిచేస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టారేణుక హామీఇచ్చారు. ఆమె ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి, నాయకులతో కలిసి పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి వేలాది మంది పార్టీ శ్రేణులతో రోడ్‌షో చేపట్టారు. పెద్ద పార్క్, వైఎస్సార్, సోమప్ప సర్కిల్, గాంధీ సర్కిల్ మీదుగా షరాఫ్ బజార్, నీలకంఠేశ్వర స్వామి ఆలయం వీధి, సోమేశ్వర, శ్రీనివాస థియేటర్ సర్కిల్ నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా శివ సర్కిల్ మీదుగా రోడ్‌షో కొనసాగింది. ర్యాలీలో బుట్టా ప్రతుల్, ఆయన సతీమణి బుట్టా సాహితి ప్రతి షాపు వద్దకు వెళ్లి వ్యాపారులను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సోమప్ప సర్కిల్ నిర్వహించిన రోడ్‌షోలో బుట్టా రేణుక మాట్లాడారు. పద్మశ్రీ మాచాని సోమప్ప పట్టణ వాసులకు అందించిన సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వ్యాపారుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామన్నారు. చేనేతల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగనన్న నేతన్న నేస్తం కింద ఏటా రూ.24 వేలు అందించి అండగా నిలిచారన్నారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపిస్తే ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ హబ్‌తో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామన్నారు. బూటకపు హామీలిచ్చే చంద్రబాబు కూటమి మేనిఫెస్టోలో చేనేతలను ఆదుకొనే ఒక్క హామీ కూడా చేర్చలేదన్నారు. సీఎం జగనన్న పథకాలను హేళన చేసిన టీడీపీ నాయకులు నేడు అవే పథకాలకు పేర్లు మార్చి అమలుచేస్తామని హామీలిస్తున్నారని ఎద్దేవా చేశారు.

మోసకారి బాబును నమ్మొద్దు: 2014 ఎన్నికల సమయంలో వందలాది హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక అమలు చేయకుండ ప్రజలను మోసగించిన చంద్రబాబుకు మరోసారి ఓటుతో బుద్ధిచెప్పి సాగనంపాలని ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య సూచించారు. అవినీతికి ఆస్కారం లేకుండా పరిపాలన సాగించిన సీఎం జగనన్నకు అండగా నిలవాలని కోరారు. అవ్వాతాతల ఇళ్ల వద్దకే పింఛన్లు అందించడాన్ని ఓర్వలేని చంద్రబాబు ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకుని వృద్ధుల మరణాలకు కారణమయ్యారని దుయ్యబట్టారు. టీడీపీ అధికారంలోకి వస్తే జగనన్న పథకాలన్నీ రద్దు చేస్తారని చెప్పారు.

పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి: ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పట్టణ ప్రజల కనీస మౌలిక సదుపాయల కల్పన కోసం కృషి చేశామన్నారు. మైనారిటీ కాలనీకి గ్రావెల్ రోడ్డు, మిలటరీ కాలనీ, సోగనూరు రోడ్డు, లక్ష్మణ్ టాకీస్ వద్ద, హెచ్‌బీఎస్ కాలనీలతో పాటు ఎన్నో వార్డుల్లో సీసీ రోడ్లు,డ్రైన్లు నిర్మించామని ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నాయకులు బుట్టా శివనీలకంఠ, పార్టీ మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి, రాష్ట్ర వీరశైవలింగాయత్ కార్పొరేషన్, శాప్ నెట్‌వర్క్ చైర్మన్లు రుద్రగౌడ్, మాచాని వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు ప్రసంగించారు. జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్షుడు రియాజ్‌అహమ్మద్, నాయకులు భీమిరెడ్డి, యుకె రాజశేఖర్, షబ్బీర్‌అహమ్మద్, వీరేంద్ర, సునీల్‌కుమార్, పేట శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– నందవరంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్, గ్రామ సర్పంచ్ తోట సావిత్రి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక రోడ్డు షో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. టీడీపీ బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని, మాట మీద నిలబడే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నందవరం మండలాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన

రాష్ట్రంలో సువర్ణపాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బీఆర్ బసిరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. అవినీతి రహిత పాలన, ప్రజల చెంతకే సేవలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, ఎంపీటీసీలు బసమ్మ, సామేలు, బీసీ సెల్ అధ్యక్షుడు విరుపాక్షిరెడ్డి, రామకోటేశ్వరరెడ్డి, గడ్డం నారాయణరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఎల్లాగౌడ్, గ్రామ నాయకులు రమేశప్పగౌడ్, దత్తాత్రేయ గౌడ్, చాంద్‌తాత, భీమన్న పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

ఎమ్మిగనూరుటౌన్: టీడీపీ విధానాలు నచ్చక వైఎస్సార్‌సీపీలో చేరేవారి సంఖ్య నియోజకవర్గంలో రోజు రోజుకు పెరిగిపోతుండటంతో ఆ పార్టీ నాయకులు డీలా పడిపోతున్నారు. ఆదివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గోనెగండ్ల మండలం పెద్దనెలటూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వెంకట్రాముడుతో పాటు మరికొందరు బుట్టా రేణుక సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదేవిధంగా కడివెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు బసిరెడ్డి, మునెప్ప, వన్నూరప్ప, మహనంది, రాముడు, లక్ష్మన్న, రంగన్న,తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



బుట్టా రేణుక సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన పెద్దనెలటూరు నాయకులు, వైఎస్సార్‌సీపీలో చేరిన కడివెళ్ల టీడీపీ, బీజేపీ నాయకులతో బుట్టా రేణుక

క్లుప్తంగా

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి


ప్రచారం చేస్తున్న పి.మురళీమోహన్ రెడ్డి

కోసిగి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తోందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం కోసిగి మండలంలోని అగసనూరు, సాతనూరు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పరిపాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించారని వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఎవరూ నమ్మి మోసపోవద్దన్నారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బెట్టన గౌడ, శ్రీనివాస రెడ్డి, ఎంపీపీ ఈరన్న, మాంతేష్ స్వామి, బుళ్లి నరసింహులు, సర్పంచ్ వడ్డే ఉలిగయ్య, సాతనూరు సర్పంచ్ మంగమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం

గోనెగండ్ల: మండలవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం ఆదివారం కొనసాగింది. గోనెగండ్ల, హెచ్.కైరవాడి, అలువాల, పెద్దమరివీడు తదితర గ్రామాల్లో బూత్ కమిటీల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీకే మద్దతు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 99 శాతం నెరవేర్చి ప్రజల నమ్మకాన్ని చూరగొన్నారన్నారు. గతంలో చంద్రబాబునాయుడు హామీలను తుంగలో తొక్కి, మ్యానిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలగించి ప్రజలను వంచించారని గుర్తుచేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి గెలిపించుకునేందుకు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలన్నారు. బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతో సంక్షేమ పాలన


కె.తిమ్మాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎమ్మిగనూరురూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక విజయం కోసం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో నాయకులు ఇంటింటికీ తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వ పథకాలు అందాయా, అందితే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విన్నవిస్తున్నారు. ఆయా గ్రామాల్లో నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. మరోసారి వైఎస్ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే సంక్షేమ పథకాలు అమలు చేస్తారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను గెలిపించాలని విన్నవించారు.

ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి


విద్యార్థి ధనుంజయను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆదోని సెంట్రల్: ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారని వైఎస్సార్‌సీపీ నాయకులు జైభీమ్ సాయిరాం, యాసిన్ బాషా పేర్కొన్నారు. స్థానిక పురపాలక ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థి ధనుంజయను బసాపురంలోని విద్యార్థి స్వగృహానికి వెళ్లి ఘనంగా సన్మానించారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ధనుంజయ 590/600 మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రుల ఆశయ సాధనకు అనుగుణంగా విద్యార్థి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఖయ్యూం, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి

వెల్దుర్తి(కృష్ణగిరి): మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ఆయన ఆదివారం మండల కేంద్రంతోపాటు రామళ్లకోట, సూదేపల్లె, నర్సాపురం గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి అవగాహన కల్పించారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలి


అమరావతినగర్‌లో ప్రచారం చేస్తున్న గౌతమిరెడ్డి

ఆదోని టౌన్: సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి గెలుపు కోసం కుమార్తె గౌతమిరెడ్డి ఆదివారం స్థానిక అమరావతినగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించిన సీఎం జగనన్నను ఆదరించాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యేను మరోమారు గెలిపించాలని కోరారు. గెలిపిస్తే రెట్టింపు స్థాయిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేస్తారని వివరిస్తూ గౌతమిరెడ్డితో పాటు మహిళా విభాగం నాయకురాళ్లు గడప గడప తిరుగుతూ ప్రచారం చేశారు.

ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన


భరతనాట్య ప్రదర్శనలో కళాకారులు

మంత్రాలయం: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంలో బెంగళూరుకు చెందిన కళాకారుల భరతనాట్య పదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆదివారం ప్రవచన మండపంలో కళాకారులు బిందూ శంకర్, అధితి జగదీష్ భరతనాట్య ప్రదర్శన కనువిందు చేసింది. భక్తి పూర్వక సంకీర్తనలకు నాట్య భంగిమలు భక్తులను అలరించాయి.

అభివృద్ధిని చూసి ఓటేయండి


ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన పెద్దతుంబళం టీడీపీ శ్రేణులు

ఆదోని టౌన్: వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో ఆదోనిలో జరిగిన అభివృద్ధి, పేదలకు అందించిన సంక్షేమ ఫలాలను గుర్తుంచుకుని ఓటు వేయాలని ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అభ్యర్థించారు. టీడీపీ మాదిరి కల్లి బుల్లి మాటలు చెబుతూ ఓటర్లను మోసం చేయడం వైఎస్సార్‌సీపీ లక్ష్యం కాదన్నారు. చెప్పిందే చేస్తాం... చేసేదే చెబుతాం.. అంటూ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని బొబ్బలమ్మగుడి, కల్లుబావి ప్రాంతాల్లో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో బీసీలకు ఎమ్మెల్యే సీటు వస్తే డిపాజిట్లు రాకుండా ఓడించిన ఘనత మీనాక్షినాయుడిదేనని, ఇప్పుడు ప్యాకేజీ ముట్టడంతో ప్రేమ ఒలకబోస్తూ బీసీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే సహించబోమన్నారు. 14 ఏళ్ల టీడీపీ పాలనలో చేయలేని అభివృద్ధిని జగనన్న ఐదేళ్ల పాలనలోనే చేసి చూపించారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. నిస్వార్థంతో సేవలందించాం, అభివృద్ధి పనులు చేశాం, సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ దరి చేర్చాం, మా పాలనలో మంచి జరిగి ఉంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కౌన్సిలర్లు కీర్తి కిషోర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బొందిలి వర్గీయులకు ప్రాధాన్యత

ఆదోని రూరల్: 2007 వరకు ఓసీలుగా ఉన్న బొందిలి కులస్తులను 2008లో బీసీ–బీ కేటగిరీలో చేర్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిదేనని ఆ వర్గం కర్నూలు జిల్లా అధ్యక్షుడు కె.నారాయణసింగ్, జిల్లా యూత్ అధ్యక్షుడు హజారే రాంసింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆదోనిలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని కలిసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యేకు శాలువా, పూలమాల వేసి సన్మానించారు. వారు మాట్లాడుతూ.. బొందిలి వర్గీయులను కేంద్రంలోనూ బీసీలుగా గుర్తించేలా కేంద్ర ప్రభుత్వానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిఫారసు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి దశరథ్‌సింగ్, ఉపాధ్యక్షుడు కె.ఎల్.బాలాజీసింగ్, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీసింగ్, యూత్ ప్రెసిడెంట్ శివరాజ్‌సింగ్ కార్యవర్గ సభ్యులు సురేష్‌సింగ్, కార్యవర్గ సభ్యులు రవిసింగ్, ఉరుకుంద కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సింగ్, మిఠాయి హరిసింగ్, సూర్యనారాయణసింగ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని సన్మానించిన బొందిలి కులస్తులు

వైఎస్సార్‌సీపీలో చేరిక

ఆదోని టౌన్: ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గౌస్, అతడి భార్య సలీమాతో పాటు మరో వంద మంది టీడీపీ నుంచి ఆదివారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేరికల ద్వారా వైఎస్సార్‌సీపీ బలం మరింత పెరిగిందన్నారు. 14 ఏళ్ల టీడీపీ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని సలీమా చెప్పారు.

కురుబలకు గుర్తింపునిచ్చింది వైఎస్సార్‌సీపీనే..

ఆలూరు: కురుబ కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత నిచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని బళ్లారి జిల్లా మాజీ డిప్యూటీ మేయర్, కురుబ సంఘం జిల్లా నాయకురాలు కురుబ శశికళ, ఆమె భర్త కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని హుళేబీడు,మరకట్టు,పెద్దహోతూరు,తంభళబీడు గ్రామాల్లో బీసీ కులస్తులతో ప్రత్యేకంగా సమావేశమై వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు మేలు


సోమలగూడూరులో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను వివరిస్తున్న నాయకులు


జగ్గాపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నందవరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదలందరికీ మేలు జరుగుతుందని, సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటువేసి వైఎస్ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ఆ పార్టీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, నరసరాజు, కోతి ఈరన్న పిలుపునిచ్చారు. వారు ఆదివారం మండల పరిధిలోని సోమలగూడూరు, జగ్గాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విన్నవించారు. అలాగే ఈవీఎంలో ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకకు, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యకు ఓటు ఎలా వేయాలనే విషయంపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. పేదల భవిష్యత్తు బాగుండాలన్నా, సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరాలన్నా ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకోవాలని కోరారు. నాయకులు చిరంజీవిరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, డీలర్ రాఘవేంద్ర, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాటే శాసనంగా పథకాల అమలు


జాలవాడిలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి


ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

మంత్రాలయం/పెద్దకడబూరు: ప్రజలకు ఇచ్చిన మాటే శాసనంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేశారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఉద్ఘాటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం పెద్దకడబూరు మండలంలోని జాలవాడి, కంబలదిన్నె, నాగలాపురం, బసలదొడ్డి, ఓంనగర్, చిన్నతుంబళం, కల్లుకుంట, పెద్దకడబూరు గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షో ఆయన ప్రసంగిస్తూ.. మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. రైతులు, మహిళలు, అవ్వతాతలు, పేద విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారని వివరించారు. టీడీపీ నాయకులు అధికారం కోసం మాయ మాటలు చెబుతున్నారని, చంద్రబాబు బూటకపు మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితి లేరన్నారు. స్థానిక టీడీపీ అభ్యర్థి బీసీలు ఏకంగా కావాలని పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో దళవాయి రామయ్య ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే టీడీపీ అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి బీసీ నినాదం తెచ్చారని ఆరోపించారు. ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారని, మరోసాని తన విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ముత్తమ్మ, రఘురాం, మల్లమ్మ, తిమ్మక్క, అంజినమ్మ, చంద్రిక, ఇస్మాయిల్, రామాంజినేయులు, చంద్రశేఖర్‌ఆచారి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హామీలను నమ్మొద్దు


ఆదోనిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఆదోని టౌన్: స్థానిక వాల్మీకినగర్‌లో ఆదివారం వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు దేవా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిని గెలిపించాలని విన్నవించారు. నాయకులు సుధాకర్, నాగరాజ్, పూలతొట్టి రాముడు, జాన్, దస్తగిరి, యువరాజ్, మల్లి, లక్ష్మన్న, బాబు, ఇబ్రహీంబాషా, అబీబ్‌బాషాతో పాటు మరికొంతమంది ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో అందించిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. టీడీపీ నాయకులు చెప్పే కల్లిబుల్లి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. 14 ఏళ్ల టీడీపీ పాలనలో ప్రజలకు ఏమి చేశారని ప్రశించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి


అధికారులకు సూచనలు చేస్తున్న ఎన్నికల అధికారి శివనారాయణశర్మ

ఆదోని రూరల్: ఈనెల 6, 7, 8 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆదోని నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ ఇస్తున్న చోటే ఓటు హక్కు వినియోగించుకునేలా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఆదోని ఎన్నికల అధికారి శివనారాయణశర్మ తెలిపారు. ఆయన ఆదివారం ఆదోని నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లు తదితర దరఖాస్తు చేసుకున్న వారందరికీ పోస్టల్ బ్యాలెట్ ఓటు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అత్యవసర సేవలు, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది ఫారం –12డీ ఇచ్చిన రిటర్నింగ్ అధికారి ప్రాంతంలోనే పోస్టల్ బ్యాలెట్ ఓటు సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ ఆర్.శేషయ్య, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధికి చిరునామా సీఎం జగన్


కౌతాళంలో ప్రచారంలో భాగంగా ఓటు ఎలా వేయాలో వివరిస్తున్న ప్రహ్లాదచారి

కౌతాళం: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మండల కన్వీనర్ ప్రహ్లాదచారి, ఉరుకుంద ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్‌లు అన్నారు. వారు ఆదివారం కౌతాళంలో వైస్ ఎంపీపీ బుజ్జీస్వామి, సర్పంచ్ పాల్‌దినకర్‌లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. శివప్పనగర్, మెయిన్‌బజార్, రాఘవేంద్రకాలనీ పలు వీధుల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని ఉరుకుందతో పాటు ఓబుళాపురం గ్రామాల్లో ఈరన్నస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్ గౌడ్ నాయకులతో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. గుడికంబాలిలో గ్రామ సర్పంచ్ సిద్దేశ్, నాయకులు చెన్నప్పధని పలువురు కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అందించి అభివృద్ధికి చిరునామాగా నిలిచారన్నారు. వైఎస్సార్‌సీపీకి ఓటువేసి నాల్గవ సారి బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని విన్నవించారు. నాయకులు అబ్దుల్‌సమద్, చౌదరిబసవ, అవతారం, భీమేష్, వెంకటరామరాజు, లింగారెడ్డి, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మనూరు జయరాం తండ్రి బెదిరింపులు..

- చిప్పగిరి కో–ఆప్షన్ సభ్యుడు సర్వర్‌ఖాన్‌కు ఫోన్‌లో బెదిరింపులు
- విరూపాక్షి తరఫున ప్రచారం చేస్తున్నందునే అక్కసు


ఆలూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సర్వర్‌ఖాన్

ఆలూరు: మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తండ్రి గుమ్మనూరు బసప్ప ఫోన్ చేసి కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని చిప్పగిరి మండలం వైఎస్సార్‌సీపీ కో–ఆప్షన్ మెంబర్ సర్వర్‌ఖాన్ తెలిపారు. స్థానిక ఎల్లార్తి రోడ్డు సమీపంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు వైఎస్సార్‌సీపీలో కొనసాగినప్పుడు తాము ఆయన గెలుపు కోసం పనిచేశామన్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ మారడంతో విరూపాక్షిని జగనన్న అభ్యర్థిగా నిలబెట్టారని, ఆయన గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం చేస్తుండటంతో బసప్ప ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెప్పారు. విరూపాక్షి గెలుపుకోసం ప్రచారం చేస్తుండటంతో దుర్భాషలాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో విరూపాక్షి సోదరుడు శ్రీరాములు, ముస్లిం నాయకులు సత్తార్‌ఖాన్, రంగస్వామి, కేసరి శ్రీనప్ప, కేసరి కోనేటి, పోతప్ప, వెంకటరాముడు ఉన్నారు.